జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 22
నవంబర్ 2024



## నేడుకూసుమంచి మండలంలో రేణుకచౌదరి పర్యటను విజయవంతం చేయండి



**పాలేరు నవంబర్ 21 ప్రజా జ్యోతి**

రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కూసుమంచి మండలం లో శుక్రవారం పర్యటన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎండి కలీం తెలిపారు. - మిగతా2లో

# కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 'సార్'!

### పందిళ్లపల్లి పాఠశాలను తనిఖీ చేసి.. 6వ తరగతి విద్యార్థులకు గ్రామర్ బోధన

### లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలని కలెక్టర్ సూచన



**మధిర, నవంబర్ 21**

చింతకాని మండలం పందిళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.. సార్‌గా అవతారమెత్తారు. తరగతి గదులను కలియతిరుగుతూ వెళ్లిన ఆయన 6వ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయురాలు ఇంగ్లిష్ బోధిస్తున్న తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి పాఠం విన్నారు. తర్వాత కలెక్టర్.. ఉపాధ్యాయుడిగా మారి స్వయంగా బోర్డుపై ఇంగ్లిష్ పాఠాన్ని, గ్రామర్‌ను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించారు. పుస్తకంలో ఉన్న పాఠ్యాంశాన్ని పిల్లలతో చదివిస్తూ.. వారి అనుమానాలు నివృత్తి చేస్తూ ముచ్చటించారు. 'పాఠశాలలో ఇంకా ఏమేం వసతులు కావాలి? జీవితంలో ఎలాంటి ఉద్యోగం చేస్తారు? ఏం కావాలనుకుంటున్నారు? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిజిటల్ ల్యాబ్‌లో పిల్లలతో కలిసి కలెక్టర్ నేలపై కూర్చొని - మిగతా2లో

### ఖమ్మానికి చేరుకున్న..

# హరీశ్‌రావు, కమలాకర్



### అజయ్ ఇంట్లో హరీశ్‌రావు, వద్దిరాజు ఇంట్లో 'గంగుల' బస

### నేడు వ్యవసాయ మార్కెట్లో మిర్చి, పత్తి యార్డుల సందర్శన

### చింతకాని మండలంలో రైతుల కుటుంబాలకు పరామర్శ

**ఖమ్మం, నవంబర్ 21:**

మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, గంగుల కమలాకర్ శుక్రవారం ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఇందుకోసం గురువారం రాత్రే వారు ఖమ్మానికి చేరుకున్నారు. మాజీ మంత్రి అజయ్‌కుమార్ ఇంట్లో హరీశ్‌రావు, వద్దిరాజు రవిచంద్ర ఇంట్లో గంగుల కమలాకర్ బసచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలకు గిట్టుబాటు ధరల్లేక వారు అనేక కష్టాలు పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో పత్తి, మిర్చి పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలనే డిమాండ్‌తో ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్‌ను హరీశ్‌రావు శుక్రవారం ఉదయం 7 గంటలకు సందర్శిస్తారు. రైతులతో మాట్లాడి వారి కష్టాలను - మిగతా2లో

# జైళ్లు.. ముద్దాయిలను మార్చే ఆశ్రమాలు

### న్యాయ వ్యవస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు

### రీ ట్రీట్‌తో సిబ్బందిలో కొత్త ఉత్సాహం


### డీఎల్ఎస్ఏ కార్యదర్శి చంద్రశేఖర్

**ఖమ్మం రూరల్, నవంబర్ 21 :** జైళ్లు ఒకప్పటి మాదిరి కాకుండా నేరప్రవృత్తి గల ముద్దాయిలను సమాజానికి ఉపయోగపడే మనుషులుగా మార్చే ఆశ్రమాలుగా మారాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గణేశ్‌లు అన్నారు. గురువారం దానవాయిగూడెంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జైళ్ల శాఖ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన రీ ట్రీట్-2024 రెండో రోజు ముగింపు కార్యక్రమం జిల్లా జైలు పర్యవేక్షణాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో - మిగతా2లో



# ఓటు నమోదుకు ప్రత్యేక శిబిరం

**జయశంకర్ భూపాలపల్లి :** ఈనెల 23, 24 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శని, ఆదివారాల్లో రెండు రోజులు బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని, వారికి నేరుగా ఓటు నమోదు కోరుతూ దరఖాస్తులు అందించవచ్చునని తెలిపారు. వవ ద్వారా దరఖాస్తు చేయవచ్చునని సూచించారు. ఓటరు ప్రత్యేక సవరణ కార్య హెల్ప్ లైన్ మొబైల్ యాప్లోనూ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రత్యేక ఓటరు 2025లో భాగంగా ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఎన్నికల సంగం మరో అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 వరకు ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని, 1.1.2025 నాటికి 18 సంవత్సరాల వయసు నిండుతున్న వారు ఫాం-6లో ఓటు నమోదుకు ఆన్లైన్లో, ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలను తెలిపేందుకు ఫాం-7, సవరణలు, నివాస గృహం మార్పు, కొత్త ఫోటో



గుర్తింపు కార్డు, దివ్యాంగులుగా గుర్తించేందుకు ఫాం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 28 వరకు అందిన దరఖాస్తులను డిసెంబరు 24 నాటికి పరిష్కరిస్తారని అన్నారు. జనవరి, 2025 జనవరి 6న ఓటరు తుది జాబితా ప్రకటించనున్నారని తెలిపారు. తుది జాబితాలో ఓటరుగా పేరు నమోదు కావాలంటే ఈనెల 28 దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటమే మార్గం

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ.**



**జమ్మికుంట :** ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. జమ్మికుంట మండలం ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం తునికి వసంత్ మాదిగ, అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెజ్జంకి అనిల్ మాదిగ మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. కొంత మంది మాల ఎంఎల్ఏ లు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి, ఇచ్చిన ప్రకటనను చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు అని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రొత్బలం ఉందని అన్నారు. మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయాడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ప్రజాపాలన కళాయాత్రలో పాల్గొన్న శాసన సభ్యులు

ప్రభుత్వ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం చేయండి.

శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.

**జయశంకర్ భూపాలపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుండి వచ్చే నెల 7వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ... ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నిర్వహిస్తున్న ప్రజాపాలన కళాయాత్రలో శాసనసభ్యులు పాల్గొన్నారు. ఒనపాకల కుమార్ కళాబృందం, సభ్యులు నిర్వహిస్తున్న కళాయాత్ర ప్రజలలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి ప్రాముఖ్యతనిస్తోందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన. కళాయాత్ర కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చిట్ట చివరి పేదలకు అందించేందుకు ప్రజల ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 'సార్'!

-మొదటిపేజీ తరువాయి

క్లాస్‌లు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యాలను ఎంచుకుని ఆ దిశగా కష్టపడి చదవాలని, విద్యతోనే సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగవచ్చన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య, నోట్‌బుక్స్, నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 50 పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని, వాటిని సంరక్షించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషలోనే మాట్లాడుకునే విధంగా ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు.

## ఖమ్మానికి చేరుకున్న.. హరీశ్‌రావు, కమలాకర్

-మొదటిపేజీ తరువాయి

తెలుసుకుంటారు. ఉదయం 11 గంటలకు ఖమ్మంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడతారు. మధ్యాహ్నం 12 గంటలకు చింతకాని మండలం ప్రొద్దుటూరులో ఆత్మహత్య చేసుకున్న రైతు బోజడ్ల ప్రభాకర్ కుటుంబ సభ్యులను, కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసుతో జైలుకు వెళ్లి వచ్చిన బీఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యను పరామర్శిస్తారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. చింతకాని మండలం లచ్చగూడెంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్ల మృతిచెందిన రైతు గూని ప్రసాద్ కుటుంబ సభ్యులను మధ్యాహ్నం ఒంటిగంటకు పరామర్శిస్తారు.

**హరీశ్, కమలాకర్‌లకు అజయ్, వద్దిరాజు స్వాగతం**

ఖమ్మం జిల్లా పర్యటన కోసం గురువారం రాత్రి ఖమ్మం వచ్చిన హరీశ్‌రావుకు పువ్వాడ అజయ్‌కుమార్ రాత్రి మమత ఆసుపత్రిలోని తన ఇంటి వద్ద స్వాగతం పలికారు. రాత్రి పువ్వాడ ఇంట్లోనే హరీశ్‌రావు బస చేశారు. హరీశ్‌కు స్వాగతం పలికిన వారిలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తదితరులు ఉన్నారు. హరీశ్‌రావుతోపాటు ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా వచ్చారు. అలాగే, తన ఇంటికి చేరుకున్న కమలాకర్‌కు ఎంపీ వద్దిరాజు స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి అజయ్ ఇంటికి వెళ్లి అక్కడున్న అజయ్‌ను, హరీశ్‌రావును కలిసి వచ్చారు.

## జైళ్లు.. ముద్దాయిలను మార్చే ఆశ్రమాలు

-మొదటిపేజీ తరువాయి

జరిగింది. తొలుత జైలర్ జైలులోని ఖైదీల గురించి తీసుకుంటున్న రోజువారీ చర్యల గురించి వివరించారు. అనంతరం లీగల్ సెల్ సెక్రటరీ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ ద్వారా సేవలు ఏ విధంగా పొందవచ్చు, ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు. రీ ట్రీట్ ద్వారా సిబ్బందిలో కొత్త ఉత్సాహం తీసుకురావడంతోపాటు సిబ్బంది పడుతున్న ఇబ్బందులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అధికారులతో చర్చించి పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందన్నారు. జైళ్ల శాఖ, న్యాయ శాఖ రెండూ సమన్వయంతో కలిసి అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా జైలు సబ్ అధికారి విజయ్ డేవిడ్, జైలు అధికారి వెంకటేశ్వర్లు, జైలర్లు సక్యనాయక్, జి.లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడుకూసుమంచి మండలంలో రేణుకచౌదరి పర్యట ను విజయవంతం చేయండి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి శుక్రవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఇటీవలే వరదల్లో కొట్టుకుపోయిన యాకోబు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని ఆయన తెలిపారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఇట్టి పర్యటన విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# మండలంలో పూర్తి కావస్తున్న కుటుంబ సర్వే

**-ఎంపిఓ,ఎం. రవీంద్ర ప్రసాద్.**

**కారేపల్లి, నవంబర్ 21, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పూర్తికావస్తుందని ఎంపీఓ, ఎం. రవీంద్ర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.మండలంలో కుటుంబ సర్వే తొంబై శాతం పూర్తయింది.ఈనెల 9వ తేదీ నుండి మండల పరిధిలోని 41 గ్రామపంచాయతీలలో సర్వే ప్రారంభమైంది. మండలంలో గుర్తించిన కుటుంబాలలో ఇప్పటివరకు 90 శాతం కుటుంబాల సర్వే పూర్తి చేశారు.157 మంది ఎన్ని మరేటర్లు 12 మంది సూపర్వైజర్ల పర్యవేక్షణలో గ్రామాల్లో ముమ్మరంగా సర్వే కొనసాగుతుంది. సర్వే చేస్తున్న సిబ్బంది వివరాలు సేకరిస్తున్న క్రమంలో గతంలో గుర్తించిన కుటుంబాల కంటే కొన్ని కుటుంబాలు అదనంగా రావడంతో మండలంలో దాదాపు సర్వే నేడు శుక్రవారంతో పూర్తవుతుందన్నారు.

# సాయిస్ఫూర్తిలో ఓరియంటేషన్ ప్రోగ్రాం

**-బి ఫార్మసీ ద్వారా 100% ఉద్యోగాలు**

**-డాక్టర్ కృష్ణమోహన్.**

**సత్తుపల్లి నవంబర్21 ప్రజా జ్యోతి.**




మండల పరిధిలోని సాయిస్ఫూర్తి కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సర విద్యార్థులకు, నూతన తరగతులు ప్రారంభోత్సవ సందర్భంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జి. కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఫార్మసీ విద్యకు ఎంతో విలువ ఉన్నదని,100% ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, బీఫార్మసీ చేసినవాళ్లు దేశ విదేశాల్లో, ఎందరో తమ తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అన్నారు. అలాంటి విద్య మీకు అందుబాటులోకి రావడం మీరు చేసుకున్న అదృష్టమని, విద్యార్థులు బుద్ధిగా చదువుకొని మంచి మెరిట్ తోటి,ఈ 4 సంవత్సరాలు పూర్తి చేస్తే కొలువు మీ చేతిలోనే ఉంటుందన్నారు. సాయిస్ఫూర్తి కళాశాల ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ సైన్సెస్, కళాశాల చైర్మన్,రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండిపార్థ సారథి రెడ్డి , విప్పాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత బండి అన్విధ,నూతన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ కళాశాలకు చైర్మన్ బండి పార్థసారధి రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని, నిర్మాణం శరవేగంగా సాగుతుందని విద్యార్థులు మంచిగా చదువుకొని లక్ష్యంతో ఉండాలని కచ్చితంగా అభివృద్ధి చెందే విధంగా ఉండాలని,మీకు సపోర్టుగా కళాశాల అండదండలు ఉంటాయని, విద్యార్థులకు కావలసిన ల్యాబ్ లు, అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరు కళాశాలకు వచ్చి మంచిగా నేర్చుకొని, మంచి పొజిషన్లో వుండి, తల్లిదండ్రులకు సమాజానికి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొండా రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డేటా ఎంట్రీ ఆపరేటర్లకు వ్యాధులపై రివ్యూ సమావేశం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




అర్బన్ హెల్త్ సెంటర్ల వైద్యులు, సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమణ వ్యాధులపై రివ్యూ సమావేశం జరిగింది. అర్బన్ లో స్క్రీనింగ్, ఫాలో అప్,అభా జెనరేషన్ లు తక్కువగా నమోదు అవుతున్నాయని, వాటిని పురోగతి సాదించాలి అలాగే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి చెప్పారు.అలాగే మాతా శిశు సంక్షేమం, వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమంలో కోల్డ్ చైన్, మెయింటైన్, ఎం సి పి కార్డ్స్ నింపటం, చేసిన సేవలు అప్డేషన్ లాంటివి సూపర్ వైజర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని చెప్పారు.లక్ష్యాలు సాదించాలని ముఖ్యంగా అభా జనరేషన్ జరుగటల్లేదని దాని పై వైద్యులు దృష్టి పెట్టాలని డబల్ యు హెచ్ ఓ కన్సల్టెంట్ డాక్టర్ సత్యేంద్రనాధ్ తెలిపారు అనంతరం మంచుకొండ పీ హెచ్ సి వైద్యులు సిబ్బంది కి జిల్లా ఇమ్మ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్ రివ్యూ తీసుకొని మాట్లాడుతూ(సెషన్ జరిగే కార్యక్రమంలో )వ్యాది నిరోధక టీకాలు వేసేటప్పుడు వాక్సిన్ ఎక్సపైరీ తేది, కోల్డ్ చైన్, తగిన సూదులు, మరియు రిజిస్టర్లు కలిగి వాటిని సరైన పద్దతిలో వాడుతున్నారో లేదో వైద్యులు, సూపర్వేజర్లు మానిటరింగ్ చేసి ఎప్పటికప్పుడు యూ విన్ యాప్ నందు అప్ డేట్ చేయించాలని అన్నారు. సూపరవైజర్లకు సబసెంటర్ లను విభజించి వాటి లో జరిగే అన్ని కార్యక్రమాల అమలు భాద్యతలు అప్పగించారు. అలాగే జిల్లా లో మంచుకొండ పీ హెచ్ సి ఆదర్శంగా ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఓ (NCD)డాక్టర్ రామారావు, డెమో సాంబశివరెడ్డి, హెచ్ ఈ ఓ సత్యనారాయణ, హెచ్ ఈ మురళి, సిబ్బంది పాల్గొన్నారు

# లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో మహా పడిపూజ



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

మధిర అయ్యప్ప స్వామి దేవాలయంలో మండల పూజా కార్యక్రమంలో మొదటి బుధవారం లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో వలిశెట్టి శ్రీనివాసరావు స్వామి 18 వ పడి సందర్భాన్ని పురస్కరించుకొని మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చెరుపల్లి శ్రీధర్ గురుస్వామి, బత్తుల శ్రీనివాసరావు గురుస్వామి, లడక్ బజార్ అయ్యప్ప భక్త బృందం పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించినటువంటి కార్యక్రమానికి ఊటుకూరు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప భజన బృందం ఆధ్వర్యంలో కొనసాగిన భజన కార్యక్రమంలో మాలాధారులు, భక్తులు అయ్యప్ప స్వామి నామ స్మరణతో భక్తిపారవశ్యం పొందారు. తదనంతరం మాలాధారులకు మరియు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు చేశారు.

# అక్టోబర్ 28 న ఆర్టీసీ కార్గో యందు పాత పార్సిల్ యొక్క వేలం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం డిపో పరిధిలోని ఖమ్మం బస్టాండ్ యందు కార్గో అండ్ పార్సెల్ సర్వీస్ విభాగానికి సంబంధించి వినియోగదారులు తీసుకెళ్ళనీ పాత పార్సిల్లను అక్టోబర్ 28వ తేదీ గురువారం రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం కొత్త బస్టాండ్ ఆవరణంలో వేలం వేయునట్లు ఎటిఎం ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల లాజిస్టిక్ మేనేజర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు గురువారం. రోజున జరిగే వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలిపారు. లాజిస్టిక్ ఆఫీస్ పరిధిలోని పెండింగ్ పార్సల్స్ క్లియరెన్స్ కోసం వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# స్వర సుధ మ్యూజికల్ యూనిట్ ఆధ్వర్యంలో



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వర సుధా మేఘమాల యూనిట్ ఆధ్వర్యంలో ఓహెూ మేఘమాల కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మధురమైన ఘంటసాల పాటలతో పాటుగా మనసుని ఉల్లాసపరిచే చక్కని డాన్సులతో ప్రదర్శించబడతాయి. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులై విజయవంతం చేయగలరని స్వర సుధా మ్యూజికల్ డైరెక్టర్ కే మాధవరావు అన్నారు.

## ఎమ్మెల్యే సోదరుడి మృతదేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



**కారేపల్లి,నవంబర్ 21,ప్రజా జ్యోతి:**
వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ సోదరుడు మాలోత్ మాల్యా నాయక్ గురువారం అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్నసింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు మాల్యా నాయక్ స్వగ్రామమైన కొత్తగూడెం హేమచంద్రపురంలో ఆయన భౌతిక కాయానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి,తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులర్పించిన వారిలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, పెద్దబోయిన ఉమా శంకర్, మెదర టోని, మల్లెల నాగేశ్వరరావు, కడియాల సుధాకర్, గుగులోత్ నాగవేణి, గుగులోత్ బీ హనీఫ్, ఎండి యాకుబ్ అలీ, మేదరి రాజా, షఫీ, తొగర శ్రీను, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు

**- ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ.**




**కారేపల్లి, నవంబర్ 21,ప్రజా జ్యోతి:**
సింగరేణి మండలం గాంధీనగర్ సమీపంలో గల రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ పుష్పలత సందర్శించారు. ఖమ్మం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సూచనల మేరకు ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించి నీటి వసతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఈ పాఠశాలలో 490 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన బోరు ద్వారా త్రాగునీటి విద్యార్థులకు సరఫరా చేస్తున్నారు. విద్యార్థులకు త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వీలుగా ఫిల్టర్ బెడ్స్ ఏర్పాటు ఇతర సదుపాయాల గుర్తించి జిల్లా అధికార యంత్రాంగానికి నివేదిక సమర్పించనున్నాము. ప్రతిరోజు విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాక ఇంజనీర్ నరసింహారావు, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రరావు ,పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 24న ఓహెూ మేఘమాల కార్యక్రమం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:**
ఆదివారం సాయంత్రం భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వర సుధా మేఘమాల యూనిట్ ఆధ్వర్యంలో ఓహెూ మేఘమాల కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మధురమైన ఘంటసాల పాటలతో పాటుగా మనసుని ఉల్లాసపరిచే చక్కని డాన్సులతో ప్రదర్శించబడతాయి. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులై విజయవంతం చేయగలరని స్వర సుధా మ్యూజికల్ డైరెక్టర్ కే మాధవరావు అన్నారు.

## అడ్వీ టెక్నాలజీ కు ఎంపికైన 8 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అడ్వీ టెక్నాలజీ కు తమ కళాశాల నుండి 8 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ జి. కృష్ణ తెలిపారు. గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని టెక్నాలజీలపై అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. డ్రైవర్లెస్ వెహికిల్స్ మరియు రోబోటిక్స్ కూడా ఇలా ఆవిర్భవించినవే అని వారు గుర్తు చేసారు. మేక్ ఇన్ ఇండియా వారి సౌజన్యంతో నిర్వహించే ప్రాజెక్టుకు క్లైయింట్ అయిన అడ్వీ టెక్నాలజీ తమ కళాశాలను సందర్శించటం, తమ విద్యార్థులను ఎంపిక చేయటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ కు జరిగిన ఎంపికలో ప్రతిభ చూపించిన 8 మంది విద్యార్థులకు వార్షిక వేతనంగా 7 నుంచి 8 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు. విద్యార్థులు అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. వైద్య, రోబోటిక్స్, టెలికమ్యూనికేషన్ రంగాలలో రానున్న రోజులలో విపరీతమైన టెక్నాలజీ కొరత ఏర్పడుతుందని, ఆయా రంగాలలో విద్యార్థులు నైపుణ్యత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ సి.ఈ.ఓ. డా. మనుసూధన్ బి.యస్., చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ లలిత. యస్., కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డా౹౹ఎ జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## వైన్ షాపులపై ఎక్సైజ్ సూపరిండెంట్ కు వినతి పత్రం

**- అందజేసిన పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్**



**పాలేరు నవంబర్21 ప్రజా జ్యోతి**
పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డు లో గల రెండు వైన్ షాపులతో ప్రజలు పడుతున్న ఇక్కట్లపై పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ ఎక్సైజ్ సూపర్డెంట్ కు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం-సూర్యాపేట రాష్ట్రీయ రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా రెండు వైన్ షాపులు నిర్వహిస్తూ అనధికారికంగా సిట్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఫుల్లుగా మద్యం సేవించిన మందుబాబులు రాత్రిపూట మహిళలు ఆటో దిగి ఇంటికి వెళుతుండగా అల్లరి పెడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే ఉదయం బడికి ,కళాశాలకు వెళ్లే విద్యార్థులకు సైతం ఇటువంటి అనుభవాలే ఎదురౌతున్నాయి అన్నారు. రహదారి పక్కనే వైన్ షాపులు ఉండటంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అవుతుందన్నారు. ప్రధానంగా మందుబాబులు వాహనాలు రోడ్డు సగభాగంలో పెడుతుండడంతో సమస్య మరింత తీవ్రతరంగా ఉందన్నారు. ఈ పరిస్థితులపై తక్షణమే చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కలిగించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొక్కు,రాజు,శేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

**పెనుబల్లి, నవంబర్ 20 (ప్రజాజ్యోతి) :**
పెనుబల్లి మండల కేంద్రంలోని వివిం బంజర జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గురువారం చెకుముకి సైన్స్ సంబరాలు 2024 సంబరాలు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో ప్రభుత్వ తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ వివిం బంజర ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, జడ్పీహెచ్ఎస్ కుప్పెనకుంట్ల ద్వితీయ స్థానం సాధించింది. ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాల విభాగంలో జడ్పీహెచ్ఎస్ చింతగూడెం ప్రథమ స్థానం సాధించగా, జడ్పీహెచ్ఎస్ కొండ్రుపాడు ద్వితీయ స్థానంలో నిలిచింది. రెసిడెన్షియల్ పాఠశాల విభాగంలో ఎంజెపిటిబిసి బాయ్స్ కుంచపర్తి ప్రథమ స్థానంలో నిలవగా టిజిఎస్ డబ్ల్యు ఆర్ ఎస్ జె సి బాయ్స్ సత్తుపల్లి ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రైవేట్ యాజమాన్య పాఠశాల విభాగంలో రమేష్ స్కై స్కూల్ ప్రథమ స్థానంలో నిలువగా, లక్ష్య టాలెంట్ స్కూల్ ద్వితీయ స్థానం పొందింది. ఈ సందర్భంగా వివిం బంజర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ వివి రామారావు మరియు చెకుముకి మండల కన్వీనర్ శ్రీ వనమా నాగేశ్వరరావు ల సమక్షంలో జరిగిన ఈ టాలెంట్ టెస్ట్ లోని విజేతలను అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని దురభిప్రాయాలను, అసమానతలను, అంధ విశ్వాసాలను తొలగించడానికి విజ్ఞానం శాస్త్రం ఎంతో ఉపయోగకరమైనదని, దీని ద్వారా విద్యార్థులు మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జి రవికుమార్, బండి రాము, కే ఎస్ ఎస్ రాజు, కిషోర్, పి.ఈశ్వర్, కే.రమేష్, సి హెచ్ సత్యనారాయణ, ఇ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

-వృత్తిపట్ల అంకితభావంతో ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాల
-ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రంగా టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ కార్యాలయం
-ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందుండే సంఘం టీఎస్ యుటిఎఫ్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

నూతన ఉపాధ్యాయులు సర్వీస్ విషయాల పట్ల అవగాహనతో ప్రభుత్వ విద్యారంగం బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టి ఎస్ యు టి ఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు కోరారు.టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయం (వీఎల్ భవన్) మధిర నందు జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి అధ్యక్షతన డీఎస్సీ 2024 నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ మేటర్స్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ సర్వీస్ మేటర్స్ ,సర్వీస్ బుక్ నిర్వహణ, సెలవు నిబంధనలు తదితర విషయాలపై వివరిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు అందుకే ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి మేరకు నూతన ఉపాధ్యాయుల వేతన బిల్లుల విషయమై ఉన్న అడ్డంకులను రెండు రోజుల వ్యవధిలో పరిష్కరిస్తామని రాష్ట్ర ట్రెజరీ శాఖ ఉన్నతాధికారులు హామి ఇచ్చారన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విద్యావేత్తలు శీలం వెంకటరెడ్డి, అనుమోలు భాస్కరరావు లు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ వృత్తిపట్ల అంకితభావంతో విద్యార్థి కేంద్రంగా విద్యా బోధన కొనసాగించాలన్నారు. సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఈ సదస్సులో సంఘ పూర్వ జిల్లా కార్యదర్శులు రావిరాల లక్ష్మణరావు, తాళ్లూరి ఆంజనేయులు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు, డివిజన్ మహిళా నాయకులు జిబిఎంఎస్ రాణి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో నిత్యం ఉపాధ్యాయులకు తోడుగా ఉంటుందన్నారు. పాఠశాల, విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసే నాయకత్వం సుదీర్ఘకాలంగా కొనసాగటం తో ఉపాధ్యాయులు మధిర డివిజన్ కార్యాలయం ను ఉపాధ్యాయ ఉద్యమ కేంద్రంగా నిలిపారన్నారు. ఆహ్లాద భరిత వాతావరణంలో ప్రాంతీయ కార్యాలయం,మధిర నందు జరిగిన ఈ సదస్సులో లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు, మధిర, ఎర్రుపాలెం మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ వినోద రావు, బి నాగరాజు, ఈ వీరయ్య, ఎన్ వెంకటేశ్వరరావు, మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బైర్ల చెన్నయ్య, లంకా నాగేశ్వరరావు, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, మండల కార్యదర్శులు కాజా సునిత, మాచారపు కళావతి, దైవం భీమ శంకరరావు, ధనిశెట్టి భాస్కరరావు, వూట్ల కొండలరావు, కూరపాటి రమేష్, బొబ్బిళ్ళపాటి రమేష్, నీలం సైదారావు, సిహెచ్ వెంకటరావు, మాగునూరి విజయ్ కుమార్, స్వర్గం శ్రీనివాసరావు , మరియు అధిక సంఖ్యలో నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో త్రివేణి పాఠశాలకు ప్రథమ స్థానం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్, జోన్-3 లో మండల స్థాయిలో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన జోషిత, తొమ్మిదవ తరగతికి చెందిన రిషిత, సరయు లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు. రికాబ్ బజార్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీపిని సందర్శించిన ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత



**కారేపల్లి,నవంబర్21,ప్రజా జ్యోతి:**

సింగరాణి మండల కేంద్రమైన సింగరే ణి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు.అనంతరం కార్యదర్శి నవీన్ తో మాట్లాడుతూ..రికార్డుల నమోదు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా నమోదు చేయాలని,పంచాయతీల పరిధిలోని మంచినీటి వాటర్ ట్యాంకులను నెలలో మూడుసార్లు ఒకటో తారీకు 11, 21 తారీకులలో శుభ్రపరచాలని తెలిపారు.నీటి ఎద్దడి తలెత్తకుండా బోర్లను రిపేరు చేయించాలని అన్నారు. ఎండాకాలంలో మిషన్ భగీరథ సమస్యలు తలెత్తినప్పుడు ఈ బోర్ల ద్వారా నీటిని సప్లై చేయాలని సూచించారు.మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఏఈ కు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, ఉప కార్యనిర్వహక ఇంజనీర్ నరసింహారావు,ఏఈ నరేందర్,జిపి సిబ్బంది తిరపయ్య,కుమారస్వామి,లచ్చయ్య,సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనే మజ్దూర్ యూనియన్ లక్ష్యం



**కారేపల్లి,నవంబర్ 21, ప్రజా జ్యోతి:**

కార్మికుల హక్కుల సాధనే మజ్దూర్ యూనియన్ లక్ష్యమని, చేసిన సేవలకు గుర్తుగా యూనియన్ ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మజ్దూర్ యూనియన్ నాయకులు అన్నారు. గురువారం ఖాజాబాబా మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కారేపల్లి సెక్షన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా కార్మికుల హక్కుల సాధన కోసం పుట్టిందే మజ్దూర్ యూనియన్ అని,కార్మికులకు మజ్దూర్ యూనియన్ చేసిన సేవలను గుర్తుచేస్తూ,కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తున్న మజ్దూర్ యూనియన్ ను అధిక సంఖ్యలో ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డోర్నకల్ బ్రాంచ్ చైర్మన్ చరణ్ నాయక్,సెక్రటరీ అంజయ్య,అసిస్టెంట్ సెక్రటరీ బాలాజీ, అక్షయ్ కుమార్, స్వామి,శ్రీను, సునీల్, రమేష్, రవి,రాందాస్, అమర్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసి ఉన్న గోడౌన్ రూమ్ సీల్ ను పరిశీలించి డబుల్ లాక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీ సమయాన్ని అడిగి తెలుసుకొని హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. భవనం ఆవరణలో చెత్తా చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫైర్ ఎక్విప్మెంట్ కండీషన్ పరిశీలించాలని సూచించారు. కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన తుమ్మల యుగంధర్



రఘునాథపాలెం ప్రజా జ్యోతి

గురువారం రఘునాథపాలెం మండల కేంద్రంలో యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ చేతుల మీదుగా పది సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు,ఆరు కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తాతా రఘురాం,గుడిపూడి రామారావు,రెంటాల ప్రసాద్ మందా బుచ్చిబాబు,నంద్య నాయక్,బోడ ఉపేందర్ నాయక్ ,రెంటాల ప్రసాద్,పందుల ఉపేందర్, బాణోత్ కృష్ణ,విజయ్,జక్కుల రామయ్య బాణోత్ తావూర్య,జిల్లా కాంగ్రెస్ నాయకులు యలనాటి కోటేశ్వరరావు తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

జన విజ్ఞాన వేదిక మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల (సిపిఎస్) నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి డేవిడ్ రాజు అధ్యక్షతన మధిర మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు గురుకుల పాఠశాల విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టాలెంట్ టెస్ట్ పరీక్ష గురువారం మధ్యాహ్నం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు ధనిశెట్టి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి అజ్మీర రవి లు తెలియజేశారు. ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను పారదోలడానికి జన విజ్ఞాన వేదిక ఖమ్మం వారు చేసే వివిధ కార్యక్రమాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ప్రతి సంవత్సరం చెకుముకి టాలెంట్ ను నిర్వహించడం జరుగుతుందని, టాలెంట్ టెస్ట్ కు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు గురుకుల పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.



టాలెంట్ టెస్ట్ విజేతలు..

ప్రభుత్వ పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం, ప్రథమ స్థానం టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ద్వితీయ స్థానం ప్రభుత్వఉన్నత పాఠశాల (సిపియస్) ప్రభుత్వ పాఠశాలలు తెలుగు మీడియం, ప్రథమ స్థానం – జడ్పీహెచ్ఎస్ మహాదేవపురం,ద్వితీయ స్థానం – జడ్పీహెచ్ఎస్ ఇల్లూరు గురుకుల పాఠశాలల విభాగం, ప్రథమ స్థానం –ఎం జె పి టీ బీసీ బాలికల కళాశాల, ద్వితీయ స్థానం – టి ఎం ఆర్ ఎస్ మైనార్టీ కళాశాల ప్రైవేటు పాఠశాల విభాగంలో, ప్రథమ స్థానం – సెంట్ ఫ్రాన్సిస్ స్కూల్ , ద్వితీయ స్థానం – భరత్ టెక్నో స్కూల్ ఈ కార్యక్రమంలో మర్లపాడు ప్రధానోపాధ్యాయులు భీమరాజు, నాగుర్ వలి, వీరయ్య, కోటారెడ్డి, వినోద రావు సుధాకర్, శర్మ వెంకటరమణ పి వెంకటేశ్వర్లు వి వి ఆర్, భీమ్ శంకర్, సతీష్ ఎమ్మెస్సార్, పిడి సునీల్, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి అంత్యక్రియలు నిర్వహించిన తనయ

**–తన తండ్రి అంతిమయాత్రకు ముందు నడిపి ఆదర్శంగా నిలిచిన కుమార్తెలు**

ప్రజా జ్యోతి ఆర్సీ మధిర



కంటే కూతురునే కనాలి రా అంటారు పెద్దలు కొడుకులు ఉన్నా వారి చేత ఆదరణకు నోచుకోని తల్లిదండ్రులు సైతం కూతురు ఆదరణ పొందుతూ జీవనం సాగించే దృశ్యాలు మనం చూస్తూ ఉంటాం.అయితే తండ్రి మృతి చెందితే కుమారులు లేకుంటే,కుమార్తెలే ఆ భాద్యతలను నెరవేర్చే ఘటనలు అరుదు.అదే తరహాలో ఓ కుమార్తె ,తన తండ్రి మృతి చెందగా అంత్యక్రియలు నిర్వహించి, తన బాధ్యతను తీర్చుకుంది కంటే కూతుర్నే కనాలి రా%ొ%అంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన సంఘటన మధిర మున్సిపాలిటీ మడుపల్లిలో గురువారం చోటు చేసుకుంది.మడుపల్లి గ్రామానికి చెందిన గుండాల ఏడుకొండలు(64)కు ముగ్గురు కుమార్తెలు.కుమారులు లేరు.అయితే వారి ముగ్గురికి వివాహం చేశారు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఏడుకొండలు గురువారం కన్ను మూశారు.తన తండ్రి మృతి చెందినట్లు సమాచారం అందుకున్న కుమార్తెలు ఇంటికి చేరుకుని,తండ్రి మృతదేహం పై పడి భోరున విళపించారు.అనంతరం అంత్యక్రియలు నిర్వహించాల్సిన సమయం ఆసన్నమైంది.అయితే కుమారులు లేక పోవడంతో ఏడుకొండలు పెద్ద కుమార్తె ఏసుమని అంత్యక్రియల బాధ్యతను తానే తీసుకుంది.ఈ నేపథ్యంలో తన తండ్రి ఏడుకొండలకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలను తన చెల్లెల్లు వెంకటరమణ, ఉషారాణి,కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహించింది.తన తండ్రి అంతిమయాత్రకు ముందు నడుస్తున్న కుమార్తెలను చూసిన పలువురు అందుకే కంటే కూతుర్నే కనాలి రా అని పెద్దలు అంటారంటూ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

# ఒక్కో నియోజకవర్గానికి రూ.50 కోట్లు

## రోడ్ల రిపేర్లకు ఎమ్మెల్యేల నుంచి ప్రపోజల్స్ తీసుకున్న ఆర్ అండ్ బీ

-పదేండ్లుగా రిపేర్లు చేయకపోవడంతో భారీగా ప్రతిపాదనలు
-కొన్ని జిల్లాల్లో టెండర్లు పిలిచిన ఆఫీసర్లు
-బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకూ ఫండ్స్



ప్రజా జ్యోతి ఆర్సీ మధిర

రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లకు రిపేర్లు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో నియోజకవర్గానికి రూ. 50 కోట్ల నిధులు కేటాయించాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా నియోజకవర్గాల్లో రిపేర్లు చేపట్టాల్సిన రోడ్ల పనుల ప్రపోజల్స్ పంపాలని ఆర్ అండ్ బీ డిపార్ట్మెంట్ ఎమ్మెల్యేలను కోరింది. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో రద్దీ ఎక్కువ ఉండి పబ్లిక్ ఇబ్బందులు పడుతున్న రోడ్లకు సంబంధించిన ప్రపోజల్స్ పంపినట్లు అధికారులు చెప్తున్నారు. మొత్తం 100 నియోజకవర్గాలకు నిధులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా, తొలి దశలో 50 నుంచి 60 నియోజకవర్గాలకు ఫండ్స్ కేటాయించనున్నట్లు తెలుస్తున్నది. ఆ నిధులు చాలవంటున్న ఎమ్మెల్యేలు గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రోడ్ల రిపేర్లకు నిధులు ఇవ్వలేదని, దీంతో రోడ్లు చాలా వరకు ధ్వంసమయ్యాయని ఆర్అండ్బీకి ఎమ్మెల్యేలు తెలిపినట్టు సమచారం. అలాగే ఇటీవలి భారీ వర్షాలు, వరదలకు వందల కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయని, బ్రిడ్జిలు, కల్వర్టులు కొట్టుకపోయాయని చెప్పినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో రూ.50 కోట్ల ఓ ఎమ్మెల్యే సుమారు రూ.200 కోట్లతో ప్రపోజల్స్ పంపినట్టు అధికారులు తెలిపారు. నిధులు సరిపోవని వాటిలో ప్రయారిటీ ప్రకారం పంపాలని కోరటంతో తగ్గించి మళ్లీ పంపారు. రోడ్ల రిపేర్లకు స్టేట్ ఫండ్స్, సీఆర్ఐఎఫ్ (సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్) ఎన్డీఆర్ఎఫ్, జిల్లా కలెక్టర్లకు ఇటీవల వరదల సమయంలో సీఎం శాంక్షన్ చేసిన రూ.5 కోట్లు ఇలా అందుబాటులో ఉన్న అన్ని నిధులను ఉపయోగించనున్నారు. త్వరలో కేంద్రం నుంచి ఎన్డీఆర్ఎఫ్ నుంచి మరి కొన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని తెలుస్తున్నది.మంత్రులకు భారీగా వినతులు రోడ్ల రిపేర్లకు ఫండ్స్ ఇవ్వాలని కొన్ని నెలల నుంచి ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, పంచాయతీ రాజ్ రోడ్ల రిపేర్లకు ఆ శాఖ మంత్రి సీతక్కకు.. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు భారీగా వినతులు ఇస్తున్నారు. అన్ని ప్రతిపాదనలను తీసుకొని ఈఎన్సీ, సీఈలకు పంపిస్తూ నిధులు అందుబాటులో ఉన్నంత వరకు మంజూరు చేయాలని మంత్రులు చెబుతున్నారు. మంత్రులను కలిసిన వారిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఉండడం గమనార్హం. ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే రోడ్ల రిపేర్లపై ప్రతిపాదనలతో సెక్రటేరియెట్లో సీతక్కకు లేఖ అందించారు. మంత్రి వెంటనే ఈఎన్సీకి ఫోన్ చేసి ప్రపోజల్స్ లేఖ పంపుతున్నానని, నిధులు ఉన్న ప్రకారం శాంక్షన్ చేయాలని ఆదేశించారని పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు.రోడ్ల పనులకు టెండర్లు నాగర్ కర్నూల్, రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ, పెద్దపల్లి, సంగారెడ్డి జిల్లాల్లో రూ.356.97 కోట్లతో రోడ్ల రిపేర్లకు ఆర్ అండ్ బీ టెండర్లను ఆహ్వానించింది. ఈ నెల 28 లోగా ఆయా జిల్లాల్లో రోడ్ల రిపేర్ల పనులకు టెండర్లు దాఖలు చేయాలని నోటిఫికేషన్ ఇచ్చింది. వచ్చే ఏడాది జూన్ వరకు రోడ్ల పనులు పూర్తి చేయాలని అందులో స్పష్టం చేసింది. రోడ్ల రిపేర్ల కోసం జపాన్, అమెరికా నుంచి తెప్పించిన ఎయిర్ ఫ్రెషర్ జెట్ ప్యాచర్, పాట్ హోల్ అండ్ రోడ్ మెయింటెనెన్స్ మిషనరీను ఇటీవల ప్రయోగాత్మకంగా రంగారెడ్డి జిల్లా చేవేళ్ల నియోజకవర్గంలో ఆర్ అండ్ బీ పరీక్షించింది. వీటి సాయంతో రోడ్లు రిపేర్ చేస్తే.. పని పూర్తయిన అరగంటలోనే వాహనాలను అనుమతించవచ్చు.అన్నారు.

# తెలంగాణలో టి.డి.పి పునర్వైభవ సాదనకు







అన్ని వర్గాల ప్రజలు అండగా నిలచి ఆదరించాలిలి మధిర మున్సిపాలిటీ పరిధిలో ది.20-11-2024 మరియు 21-11-2024 న మధిర పట్టణంలో చెరుకుమల్లి వారి వీది,సిద్ధారెడ్డి రోడ్ ప్రాంతంలో టి.డి.పి సభ్యత్వ నమ్మోదు కార్యక్రమం చురుకుగా సాగింది,ఈ కార్యక్రమంలో టి.డి.పి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డా,వాసిరెడ్డి. రామనాధం, రాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు,పట్టణ కన్వీనర్ మల్లాది. హనుమంతరావు, బి.సి నాయకులు వంగాల.రామకోటి,మహిళా నాయకురాలు మేడేపల్లి.రాణి పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టి.డి.పి పాలనలో పేద వర్గాల సంక్షేమం,తెలంగాణ ప్రాంత అభివృద్ధి జరిగిందని అనేక సంస్కరణలు తేవడంతో పాటు అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత స్వర్గీయ ఎన్.టి.ఆర్,చంద్రబాబు గార్లదని అలాంటి నేపధ్యమున్న టి.డి.పి ని తెలంగాణలో ఆదరించి అండగా నిలవాల్సిన అవసరాన్ని పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలు గుర్తించాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో మేడ.వెంకటేశ్వర్రావు, వాసిరెడ్డి.ఈశ్వర్రావు, వీరవెల్లి.కోటేశ్వర్రావు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం బలోపేతానికి కృషి చేస్తా

-నూతన అధ్యక్షులు రుద్రాక్ష నరసింహ చారి..



తల్లాడ, నవంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం వ్యవస్థాపకులు బాజోజు శేషభూషణరావు ఆధ్వర్యంలో గురువారం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రుద్రాక్ష నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణ, ఉపాధ్యక్షులు ఇందోజు రవి, కోశాధికారి గంటల వెంకటాచారి, జాయింట్ సెక్రెటరీ రుద్రాక్ష బ్రహ్మం, గౌరవ సలహాదారులు ఇందొజు బ్రహ్మయ్య, బండారు వీర బ్రహ్మాచారి,ఉల్లి శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు తాటికొండ పద్మావతి, మహిళా కార్యదర్శి కే. సునీత ఎన్నుకున్నారు. అనంతరం వారికి ఘన సన్మానం నిర్వహించారు. నూతన కమిటీ చేత ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో తల్లాడ మండల విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందజేసిన లయన్స్ క్లబ్

-అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి
-పీఎంజేఎఫ్ లయన్ రేపాల
-లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలని పి ఎం జె ఎఫ్ లయన్ రేపాల మదన్మోహన్, లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావులు అన్నారు. గురువారం కూసుమంచి, చేగొమ్మ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఒక్కో పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయలు విలువచేసే స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. యువజన సాధికారిక జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ విద్యార్థుల అభ్యున్నతి కాంక్షిస్తూ చేగమ్మ కూసుమంచి పాఠశాలల విద్యార్థులకు ఒక్కో పాఠశాలకు పదివేల రూపాయలు విలువ చేసి రెండు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, పిడీజి పీఎంజేఎఫ్ లయన్ మోతుకూరి మురళీధర్, లయన్ డాక్టర్ డి పి సి రావు, విశ్వేశ్వరరావు, దుర్గా నాగేశ్వరరావు, వి వెంకయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు డి విక్రమ్ రెడ్డి, టి చంద్రశేఖర్, పిడిఎస్ రాజు, బి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత ప్రజాపాలన విజయోత్సవాలు



**తిరుమలయపాలెం, నవంబర్ 21, ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల చేత ఆరు గ్యారెంటీలు ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, 500 కే గ్యాస్ బండ, రైతు రుణమాఫీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరుపై కళాకారులు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు, కళా యాత్రలో భాగంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు, బచ్చోడు, కొక్కిరేణి గ్రామాలలో ప్రజాపాలన కళాయాత్ర లో భాగంగా కళాకారులు పాల్గొని తమ ఆటపాటలు, నృత్యాలు, మిమిక్రీ, మ్యాజిక్ కళారూపాల ద్వారా గ్రామాలలో ప్రజలకు ప్రజా పాలన గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు చేపలమడుగు కోటేశ్వరరావు, కొమ్ము రమేష్, మునగాల వెంకటరత్నం, బీరేలి రమణ, బానోతు రవి, మేడ ముత్తయ్య, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ ప్రజలు, పెద్దలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## నేడు మండలంలో రేణుకా చౌదరి పర్యటన

**-మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్.**



**కారేపల్లి, నవంబర్ 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో నేడు శుక్రవారం మాజీ కేంద్ర మంత్రివర్యులు, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి సింగరేణి మండలంలో పర్యటించనున్నట్లు సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ గురువారం ఒక ప్రకటన తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని గంగారాం తండా గ్రామానికి చెందిన యువ వ్యవసాయ శాస్త్రవేత్త నూనా వత్ అశ్విని ఆమె తండ్రి సెప్టెంబర్ ఒకటో తారీఖున వరద ఉధృతికి మరణించిన సంగతి విధితమే, వారి కుటుంబాన్ని పరామర్శ కొరకు నేడు రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ మధ్యాహ్నం ఒంటిగంటకు గంగారం తండా వస్తున్నారు, వారి పర్యటనను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# యాదవుల ఐక్యత ను చాటడం కోసం జరిగే యాదవ సమారాధన కార్యక్రమం జయప్రదం చేయండి

**– ప్రచార జాత కార్యక్రమంలో మేకల మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్, వెన్నపూసల సీతారాములు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఈనెల 24 న యాదవ బంధుమిత్రుల వన సమారాధన కార్యక్రమం చెరుకూరి మామిడి తోట ఖమ్మంలో జరుగుతుందని, యాదవుల ఐక్యతను నిరూపించుకోవడం కోసం జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు యాదవ్ లు పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదవ బంధు మిత్రల ప్రచార జాత కార్యక్రమం కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలంలో జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవులు భారీ ఎత్తున పాల్గొని పంపిణీ చేశారు. అనంతరం మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన మన హక్కులు సాధించుకోవాలంటే వర్గాలకతీతంగ, ఐక్యం కావలసిన అవసరం ఉన్నదని, పేద,ఉన్నత అనే తేడా లేకుండా సహపంక్తి భోజనం చేసి, మన నాయకుల ప్రసంగాలతో చైతన్యం కావలసిన అవసరం ఉండటం వలన , ఒకప్పుడు చట్టసభలలో మేజర్ గా ఉన్న మనం గురువారం మైనారిటీ లో కూడా లేకపోవడం మన దురదృష్టమని వ్యాఖ్యానించారు. ప్రతి యాదవ కుటుంబం విధిగా పాల్గొనాల్సిందిగా వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లె బోయిన శ్రీనివాస్, పొదిల సతీష్, మెండే వెంకటేష్, సోమనబోయిన లింగయ్య, మొరిమేకల నాగేశ్వరరావు, బాలిని శ్రీశైలం పల్లెబోయిన శ్రీనివాసరావు బుర్ర మమత, భారీ సురేష్ కాంసాని గురవయ్య వట్టే నాగేశ్వరరావు వాగదాని కన్నయ్య, బట్టు మల్లయ్య మన్నే కోటేశ్వరరావు, మన్నే శ్రీను, గొలుసు రవి కూరాకుల నాగేశ్వరరావు, చిలకల లింగయ్య, పూజల బుచ్చయ్య చిన్నబోయిన వీరబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం







**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-చింతకాని మండలం పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, చింతకాని మండలం పందిళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. కలెక్టర్, పాఠశాల నందు తరగతి గదులు తిరుగుతూ, విద్యా భోదన ప్రకియను పరిశీలించారు. పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు ఇంగ్లీష్ బోధిస్తున్న తీరును పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఇంగ్లీష్ పాఠాన్ని విన్నారు. అనంతరం టీచర్ లా బోర్డుపై ఇంగ్లీష్ పాఠాన్ని, గ్రామర్ ను పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు. పుస్తకంలో ఉన్న పాఠ్యాన్ని పిల్లలతో ఉచ్చరిస్తూ చదివించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, జీవితంలో ఏలాంటి ఉద్యోగం చేయాలి, ఏం అవ్వాలి అనుకుంటున్నారు, తల్లిదండ్రుల ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్, పిల్లలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ లాబ్ లో పిల్లలతో కలెక్టర్ నేలపై కూర్చొని డిజిటల్ క్లాస్ ను వీక్షించారు. కంప్యూటర్ యొక్క ప్రయోజనాలు, మారుతున్న టెక్నాలజీ వలన పిల్లలకు మంచి, చెడు గురించి కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని అన్నారు. పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకోవాలని అన్నారు. లక్ష్యం సాధన దిశగా మన ప్రయాణం చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ ఇచ్చామని, నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ముందుగా జిల్లాలోని 50 ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయలు పండిస్తున్నామని విద్యార్థులు వాటిని సంరక్షణించే బాధ్యత తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాషలో సంభాషించే దిశగా వారిని టీచర్ లు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఇంగ్లీషు భాష అవసరం గురించి పిల్గలకు కలెక్టర్ వివరించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాఠశాల హెచ్ఎం, టీచర్లు తదితరులు ఉన్నారు.

# ఈనెల 26న కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయండి

**-అఖిలపక్ష కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త పిలుపు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




కేంద్రలో నరేంద్ర మోడీ ఒలంపిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు కనీస మద్దతు ధర, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు, నాలుగు లేబర్ కోడలను వ్యతిరేకిస్తూ అఖిలపక్ష రైతు కార్మిక వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని కార్మిక రైతు వ్యవసాయ కార్మిక నాయకులు పిలుపునిచ్చారు. బైపాస్ రోడ్ లోని ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) ఖమ్మం జిల్లా స్తాయి సమావేశం ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో జరిగిన మహత్తర రైతు పోరాటం వల్లన జరిగిన చర్చల్లో భాగంగా కనీస మత ధరను ఇస్తామని హామీ ఇచ్చినట్లు వారు గుర్తు చేశారు. కానీ ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. రైతు ప్రతినిధులతో మోడీనే స్వయానా రెండుసార్లు చర్చల్లో పాల్గొన్న అవి సఫలం కాలేదు అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను కూడా రద్దు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ బడ్జెట్ లోను వ్యవసాయ కార్మికుల ఊసే లేదన్నారు. భారతదేశ వ్యాప్తంగా కిసాన్ సంయుక్త మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా ఈనెల 26వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు వారు తెలియజేశారు. కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘం నాయకులు బొంతు రాంబాబు, బందేల ఎంకయ్య , అఖిలపక్ష కార్మిక నాయకులు తోట రామాంజనేయులు , గాదే లక్ష్మీనారాయణ, రావి శివరామకృష్ణ, ఎండి వై పాషా కళ్యాణం వెంకటేశ్వరరావు, జి రామయ్య, అఖిలపక్ష వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తాటి వెంకటేశ్వరరావు మెరుగు సత్యనారాయణ ఎర్ర శ్రీనివాసరావు తిమ్మిడి హనుమంతరావు,ఎం లక్ష్మీనారాయణ ,కె శ్రీనివాస్ ,బందెల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూముల జోలికొస్తే తిరగబడతాం

**-కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని మానుకోవాలి**

**-టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో లగచర్ల గిరిజనుల అక్రమ అరెస్టులపై నిరసన**

**తిరుమలాయపాలెం, నవంబర్ 21, ప్రజా జ్యోతి :**



లగచర్లలో రైతులు అక్రమ అరెస్టు నిరసిస్తూ టిఆర్ఎస్ అధినేత పిలుపు మేరకు గురువారం మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగే ర్యాలీకి తిరుమలయపాలెం నుంచి టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున బయలుదేరారు టిఆర్ఎస్ మండల అధ్యక్షుడుభాష బోయిన వీరన్న మాట్లాడుతూ అల్లుడి స్వలాభం కోసం సీఎం అమాయక గిరిజనుల భూములను ఫార్మా పేరుతో లాక్కోవడానికి చూస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుభాష బోయిన వీరన్న ఆరోపించారు.

**గిరిజనుల భూముల జోలికొస్తే తిరగబడతాం**

బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో గిరిజన మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెసకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రైవేట్ ఫార్మా కంపెనీలకు ధారాదత్తం చేయడానికి లగచర్లలోని 1,300 ఎకరాల గిరిజన భూములను లాక్కోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుందన్నారు. గిరిజనులపై కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇకముందు గిరిజనుల భూముల జోలికొస్తే ఆందోళన తప్పదని, గిరిజన భూముల జోలికొస్తే తిరగబడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాష బోయిన వీరన్న, కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ, తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కొంద బాల వెంకటేశ్వర్లు, దేవరం దేవేందర్ రెడ్డి, వంచర్ల సత్యనారాయణరెడ్డి, బోడ మంచా నాయక్, ఆలస్యం నాగేశ్వరరావు, గంట కృష్ణ, పోలే పొంగు వెంకటేశ్వర్లు, కొప్పూరు సత్తిరెడ్డి, పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, యూత్ నాయకులు చామకూరి శరత్, దూదిమెట్ల శ్రీనివాస్, రేపాకుల రవి, గుంటి పుల్లయ్య, కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడుకూసుమంచి మండలంలోరేణుకచౌదరి

**-పర్యట ను విజయవంతం చేయండి**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు. ఎండి. కలీం**

**పాలేరు నవంబర్ 21 ప్రజా జ్యోతి**



రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి కూసుమంచి మండలం లో శుక్రవారం పర్యటన చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎండి కలీం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి శుక్రవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో ఇటీవలే వరదల్లో కొట్టుకుపోయిన యాకోబు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని ఆయన తెలిపారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు కార్యక్రమంలో పాల్గొని ఇట్టి పర్యటన విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పెనుబల్లి లో సాయి బాబా భజనలు, నగరసంకీర్తన



**పెనుబల్లి, నవంబర్21(ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండల కేంద్రంలో గురువారం రాత్రి పెనుబల్లి సాయి పీఠం నందు పీఠం గురుస్వామి బొర్రా శ్రీను సాయి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా భారీ భజన కార్యక్రమాన్ని టేకులపల్లి గ్రామానికి చెందిన పోతురాజు రామారావు పావని దంపతులు నిర్వహించారు. ఈ భజనా కార్యక్రమంలో పెనుబల్లి మండలంలోని అనేకమంది సాయి మాలదారులు, అయ్యప్ప మాలదారులు గ్రామస్తులు పాల్గొని బాబా వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, సాయి సంకీర్తన భజనలతో పెనుబల్లి ప్రాంతం మారుమోగింది. అనంతరం అల్పాహారం, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ లో యస్.జీ.టీ లుగా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పెనుబల్లి గ్రామానికి చెందిన బండి జమున, గోదా వరలక్ష్మి, సంపెట రేణుక, మిద్దె మనీషా లను పెనుబల్లి సాయి పీఠం వారు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురుస్వామి బొర్రా శ్రీను సాయి మాట్లాడుతూ భజన యొక్క నిజమైన ఉద్దేశ్యం ఏమిటంటే, మనిషి తన హృదయాన్ని మరియు మనస్సును శుభ్రపరచడం, అది అతనిని మాయ యొక్క బంధాల నుండి విడుదల చేసేలా చేస్తుంది మరియు అతని సహజమైన దైవత్వం అతనికి జీవితంలోని అన్ని అంశాలలో ఆనందం మరియు శాంతితో ప్రకాశించేలా చేస్తుంది. భజనలు మాత్రమే ప్రతి హృదయంలో దైవత్వం యొక్క మెరుపును ప్రకాశింపజేసే అవకాశాన్ని సృష్టించగలవు అని అన్నారు.

# 85% పైగా పూర్తయిన సమగ్ర కుటుంబ సర్వే

**-కూసుమంచి మండల ఎంపీడీవో. వేణుగోపాల్ రెడ్డి**



**పాలేరు నవంబర్ 21 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండలంలోని వివిధ గ్రామాలలో కుటుంబ సర్వే 85% పైగా పూర్తయిందని శుక్రవారం కూసుమంచి మండల ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ నెల 9 నుంచి 41 గ్రామాలలో పంచాయతీలలో సర్వే ప్రారంభమై మండలంలో ఇప్పటివరకు గుర్తించిన 20,836 కుటుంబాలలో ఇప్పటివరకు 17,849 కుటుంబాలను సర్వే పూర్తి చేశామని వారు తెలిపారు. 163 మంది ఎన్యూమరేటర్లు 16 మంది సూపర్వైజర్లు పర్యవేక్షణలో గ్రామాలలో ముమ్మ రంగా సర్వే కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. సర్వే ప్రక్రియపై ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సర్వే చేస్తున్న సిబ్బంది వివరాలు స్వీకరిస్తున్న క్రమంలో గతంలో గుర్తించిన కుటుంబాల కంటే అదనంగా కుటుంబాల సంఖ్య పెరుగుతున్నందు వలన పూర్తి వివరాలు 23 తర్వాత అందుబాటులో ఉంటాయని అనగా ఈనెల 23వ లోపు మండలంలోని దాదాపు సర్వే పూర్తవుతుందని వారు తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న అధికారులకు ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు కలగలేదని వారు తెలిపారు.

# క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం డాక్టర్ పృథ్వి నాయక్







మధిర ఆర్సి ప్రజా జ్యోతి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డా :బానోత్ కళా వతి భాయ్ ఆదేశాలు మేరకు జిల్లా క్షయ నివారణ అదికారి డా వరికూటి సుబ్బారావు సూచనల మేరకు 2025 క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా మహాదేవపురం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పరిధిలో గల రాయపట్నం గ్రామం నందు క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని నమూనాలను ఖమ్మం సిబినాట్ పరీక్ష కేంద్రానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దెందుకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వి మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించిన దగ్గు ఆకలి లేకపోవడం బరువు తగ్గడం సాయంత్రం జ్వరం రావడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నీ సంప్రదించి తెమడ పరీక్షను చేయించి క్షయ నిర్ధారణ అయినచో ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లు ,ఎస్ టి ఎస్ సందీప్, ఎస్టిఎల్ఎస్ శివ, హెల్త్ సూపర్వైజర్ కొండయ్య , ఎం ఎల్ హెచ్ పి ఐశ్వర్య, ఎంపీహెచ్ఏ విజయ కుమారి, ఆశా కార్యకర్తలు నానమ్మ , విజయమ్మ ఐకెపి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడే రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి పర్యటను విజయవంతం చేయండి

**-టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి .వెంకటరత్నం**



పాలేరు నవంబర్21 ప్రజా జ్యోతి

రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి కూసుమంచి మండలంలో శు క్రవారం పర్యటిస్తారని టీపీసీసీ అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మట్టే. గురవయ్య తెలిపారు.గురువారం కూసుమంచిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వచ్చిన బారీ వరద ప్రవాహం మూలంగా కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామానికి చెందిన యాకోబు కుటుంబ సభ్యులు పరామర్శిస్తారని ఆయన తెలిపారు. తధానంతరం హైదరాబాదు తిరిగి ప్రయాణం చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండల అధ్యక్షులు మట్టే గురువయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నం సంగయ్య, కలీం, మీరాబాయి, సొందు, తదితరులు పాల్గొన్నారు.

# చోరీలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి










**- ఎస్సై షాకీర్**
**-ఆడపిల్లలను ఏడిపిస్తే కఠిన చర్యలు తప్పవు- జాగ్రత్త.**
**-రాత్రి 10-30 నిమిషాల తర్వాత దుకాణాలన్నీ బంద్ చేయాలి.**

కల్లూరు నవంబర్ 21(ప్రజా జ్యోతి):

చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఆడపిల్లలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు ఎస్సై షాకీర్ అన్నారు. గురువారం కల్లూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో షాకీర్ మాట్లాడుతూ ఇటీవల కొన్నిచోట్ల దొంగతనాలు యూటీజింగ్ లాంటివి జరుగుతున్న తరుణంలో ప్రజలు,బ్యాంకర్లు జాగ్రత్త వహించాలని అన్నారు. రాయపత్రి ఎస్బిఐ లో 9 కేజీల 500 గ్రాముల బంగారం చోరీకి గురైనందున మండలంలో ఉన్న బ్యాంకులను,ఏటీఎంలను తనిఖీ నిర్వహించిన ఎస్సై షాకీర్ ఈ తనిఖీలలో సెక్యూరిటీ సిస్టం చాలా వీక్ గా ఉందని అందువలన సెక్యూరిటీ సిస్టం పకడ్బందీగా నిర్వహించాలని,అదేవిధంగా బ్యాంకులకు అన్ని వైపులా సీసీ కెమెరాలు పటిష్టంగా అమర్చి నిరంతరం పర్యావేక్షించేలా,లాకర్ రూమ్ పకడ్బందీగా టైట్ సెక్యూరిటీతో ఉంచి అలారం సిస్టమును అతి పెద్ద సౌండ్ తో అమర్చాలని బ్యాంకర్లకు సూచించారు.మండలంలో దుకాణదారులు రాత్రి 10:30 నిమిషముల తర్వాత ఎట్టి పరిస్థితిలోనూ షాపులు ఓపెన్ ఉండకూడదాని ముఖ్యంగా మద్యం ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మకూడదని అలా అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మండలములో విద్యాసంస్థల యందు స్కూళ్లకు కాలేజీలకు వెళ్లే ఆడపిల్లలను కొందరు పోరంబోకులు వెంటపడి వేధిస్తున్నారు.అట్లాంటి వారిని ఎట్టి పరిస్థితిలోనూ ఉపేక్షించేది లేదన్నారు.అలా ఎవరైనా చేసిన ఎడల క్రిమినల్ చర్యలు తప్పవు.పోరంబోకుల గురించి ఎవరైనా స్టేషన్ హౌస్ ఆఫీసర్ కానీ వందకి గానీ డయల్ చేసిన ఎడల వారిని గోప్యంగా ఉంచడం జరుగుతుంది.అందువలన అందరూ సహకరించాలని కోరారు. సోషల్ మీడియా పేరుతో ప్రెస్ పేరుతో అనవసరంగా ఎవరైనా నగదు డిమాండ్ చేస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయి.అందరూ తగు జాగ్రత్తగా ఉంటూ శాంతి భద్రతలను కాపాడాలని ఆయన కోరారు.

# బెల్టు షాపు పెడితే.. బెల్టు తీస్తా: చంద్రాబాబు మాస్ వార్నింగ్

**-ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానన్న చంద్రబాబు**
**-వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని విమర్శ**
**-రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని వ్యాఖ్య**




నవంబర్ 21(ప్రజా జ్యోతి):

మద్యం అమ్మకాలు పారదర్శకంగా ఉండాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేవలం వైన్ షాపుల ద్వారా మాత్రమే అమ్మకాలు జరగాలని చెప్పారు. ఎవరైనా బెల్టు షాపులు పెడితే... వారి బెల్టు తీస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు. బెల్టు షాపులు లేకుండా స్థానిక ఎమ్మెల్యేలు చూసుకోవాలని చెప్పారు. రాష్ట్రంలో ఎవరైనా క్రైమ్ కు పాల్పడితే తాట తీస్తానని హెచ్చరించారు. అమ్మాయిలు, మహిళలపై సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెడితే అదే వారికి ఆఖరి రోజు అన్నారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజలు తనను ఆదరించారని... ఎక్కువసార్లు ప్రజలు తనను సీఎం చేశారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో తనను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని... జైలుకు కూడా పంపించారని అన్నారు. అధికారం ఉన్నా, లేకున్నా తాను ప్రజల కోసమే పని చేశానని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్ పైకి వెళ్లిందని అన్నారు. కీలక సమయంలో ప్రజలు తమకు ఘన విజయం అందించారని చెప్పారు. కేంద్రం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిలో పడుతోందని అన్నారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ. 4 వేలకు పెంచామని చంద్రబాబు చెప్పారు. 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేశారని మండిపడ్డారు. అప్పులను లెక్కలతో సహా అసెంబ్లీలో చూపించామని చెప్పారు. పేదలకు పక్కా ఇళ్లను నిర్మించిన ఘనత టీడీపీకే దక్కుతుందని అన్నారు.